# అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 23- 9- 2026 సంపుటి : 6 సంచిక : 224 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00





# బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా నిధులు.

## అట్రాసిటీ, నిఘా, పర్యవేక్షణ కమిటీ సమీక్షలో సీఎం

- ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు
- నిరంతరం ప్రభుత్వం కృషి
- బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు
- అణిచివేతపై రాజకీయాలకు
- అతీతంగా పోరాడుదాం
- కేసులు ఎక్కువగా నమోదవుతున్న 73
- గ్రామాలపై నిఘా పెట్టాలి: సీఎం రేవంత్

హైదరాబాద్, **అభ్యుదయం**

రాష్ట్రంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవం, పౌరహక్కుల పరిరక్షణే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేవలం పథకాల కేటాయింపులతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, స్థిరమైన ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధించి సమాజంలో గుణాత్మక మార్పు వస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అణచివేతను, వివక్షను పూర్తిగా రూపుమాపేందుకు రాజకీయ విబేధాలను పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా వెంటనే విడుదల చేసేందుకు 'గ్రీన్ చానల్' ద్వారా నిధులు కేటాయించాలని, సకాలంలో ఆర్థిక సహాయం, పునరావాసం దక్కేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం-1989 అమలు తీరుతెన్నులపై ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ కీలకమైన సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయ ఓస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతోపాటు చట్టంపై చేపడుతున్న అవగాహన


మిగతా 2లో


# ఈగల్ ఫోర్స్‌కు జాతీయస్థాయి గుర్తింపు




## డిల్లీలో అవార్డు అందుకున్న ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ శాండిల్య అభినందించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, **అభ్యుదయం**

డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో తన ప్రతిభ చాటుకుంది. తెలంగాణ ఈగల్ ఫోర్స్ చేపట్టిన సమన్వయ చర్యలు, దర్యాప్తు, నిరోధక కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు లభించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా న్యూఢిల్లీలో ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్‌శాండిల్య మంగళవారం జాతీయస్థాయి పురసారం అందుకున్నారు.తెలంగాణ వార్తలు

న్యూఢిల్లీలో ఈ నెల 22, 23 తేదీల్లో నారోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడో జాతీయ స్థాయి యాంటీ నారోటిక్స్ టాస్‌ఫోర్స్(ఏఎన్‌టీఎఫ్) అధిపతుల సమావేశంలో గుర్తింపు లభించింది. 7 అంశాల్లో దాదాపు 80 మార్కు లు రావడంతో జాతీయస్థాయిలో గుర్తింపు దక్కింది. జాతీయస్థాయి గుర్తింపుతో డీజీపీ సీవీ ఆనంద్ ఈగల్ ఫోర్స్‌ను అభినందించారు.

# రాబోయే శాసనమండలి ఎన్నికలపై పార్టీ నేతలందరూ దృష్టిసారించాలి

## సర్కార్‌పై యువత, ఉద్యోగుల్లో వ్యతిరేకత

## పార్టీ నేతలు ఓటర్ల నమోదుపై దృష్టిపెట్టాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, **అభ్యుదయం**

: రాబోయే శాసనమండలి ఎన్నికలపై పార్టీ నేతలందరూ దృష్టిసారించాల్సిందేనని, ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. మంగళవారం తెలంగాణభవన్‌లో పార్టీ శాసనసభాపక్ష ఉప నాయకులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితాఇంద్రారెడ్డి, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులతో కేటీఆర్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూల్ వస్తుందని, షెడ్యూల్ వచ్చేనాటికే సిద్ధంగా ఉందామని


మిగతా 2లో


# కాంగ్రెస్ వైఫల్యంతో రాష్ట్రంలో కరెంట్ సంక్షోభం



- తెలంగాణలో విద్యుత్తు నిర్వహణ అస్తవ్యస్తం
- బేసిన్‌లోనే ఉన్న ప్రాజెక్టులకు రేవంత్ నీళ్లు తెస్తలేడు


2లో


తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే విద్యుత్తు వ్యవస్థ నిర్వహణను పూర్తిగా భ్రష్టుపట్టించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# 'ఉడాన్ 2.0' పథకంపై కేంద్ర ప్రభుత్వం ఆశలు

- ఏపీ, తెలంగాణ సహా 21 రాష్ట్రాలతో విమాన శాఖ, ఏఏఐ ఎంఓయూలు
- ప్రస్తుత గిరాకీ దృష్ట్యా దేశంలో కనీసం ఐదు ఎయిర్‌లైన్స్ అవసరం..
- కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు




మిగతా 2లో


న్యూఢిల్లీ: **అభ్యుదయం**

దేశంలో ప్రాంతీయ విమానయానాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రారంభించిన 'ఉడాన్ 2.0' పథకంపై కేంద్ర ప్రభుత్వం చాలా ఆశలు పెట్టుకుంది. ఈ పథకం ద్వారా విమానయాన రంగంలోకి రూ.60,000 కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పెట్టుబడులే రూ.30,000 కోట్ల వరకు ఉంటాయన్నారు. మిగతా మొత్తం రాష్ట్ర ప్రభుత్వాలు, విమానయాన సంస్థల ద్వారా రావచ్చన్నారు. ఉడాన్ 2.0 పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలతో జరిగిన అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) కార్యక్రమంలో ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఈ పథకం కింద ప్రాంతీయ విమానాశ్రయాల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విమాన శాఖ, భారతీయ విమానాశ్రయాల నిర్వహణ సంస్థ (ఏఏఐ)తో ఎంఓయూలు కుదుర్చుకున్నాయి.

# ‘ఉడాన్ 2.0’ పథకంపై కేంద్ర ప్రభుత్వం ఆశలు

స్పైస్‌జెట్‌పై డీజీసీఏ పర్యవేక్షణ : ఆర్థిక కష్టాల్లో ఉన్న స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్స్ నిర్వహణ, ఆర్థిక పరిస్థితులను పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్టు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇప్పటికే ఆ సంస్థకు అత్యవసర పరపతి హామీ పథకం (ఈసీఎల్‌జీఎస్) కింద రూ.150 కోట్లు సమకూర్చినట్టు తెలిపారు. ప్రస్తుత గిరాకీ దృష్ట్యా మన దేశంలో ఒక్కొక్కటీ 100 విమానాలతో కూడిన ఐదు విమానయాన సంస్థల అవసరం ఉందని రామ్మోహన్ నాయుడు చెప్పారు.ఎయిర్‌పోర్టు ఆపరేటర్లకు ఎయిర్‌లైన్స్‌లో వాటాపై త్వరలో నిర్ణయం: విమానాశ్రయాల నిర్వహణ సంస్థలు ఎయిర్‌లైన్స్‌లో వాటా కలిగి ఉండడంపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అన్ని విషయాలను పరిశీలించాకే ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతానికైతే ఎయిర్‌పోర్టుల ఆపరేటర్లు దేశీయ విమానయాన సేవల సంస్థల్లో వాటా కలిగి ఉండడంపై ఎలాంటి నిషేధం లేదన్నారు.

పండుగ సీజన్‌లో సముచిత చార్జీలు

పండుగ సీజన్‌లోనూ విమానయాన సంస్థల చార్జీలు సముచితంగా ఉండాలని రామ్మోహన్ నాయుడు కోరారు. అలాగని చార్జీలపై గరిష్ఠ పరిమితి విధించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. పండుగలు, ఇతర రద్దీ సమయాల్లో విమాన చార్జీలను పెంచేస్తున్న నేపథ్యంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే చార్జీల పెంపుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమానయాన సంస్థలతో చర్చిస్తూనే ఉందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఎయిర్‌లైన్స్‌ల ఇంధన వ్యయాలూ భారీగా పెరిగిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

# ఇరాన్‌కు కళ్లెం..

## పశ్చిమాసియా వాణిజ్యానికి సరికొత్త ఊపు




పశ్చిమాసియాలో రగులుతున్న ఉద్రిక్తతలు, చమురు రవాణాకు పొంచి ఉన్న ఇరాన్ ముప్పు అంతర్జాతీయ సమాజాన్ని కలవరపెడుతున్న వేళ.. అగ్రరాజ్యం అమెరికా వ్యూహాత్మక పాచిక విసిరింది. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్ నిర్దేశిత చెక్‌పోస్టుల పెత్తనానికి శాశ్వత అడ్డుకట్ట వేసేందుకు డొనాల్డ్ ట్రంప్ ‘ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్’ (ఐఎంఈసీ)కు బాహాటంగా జైకొట్టారు.

సంధానానికి సరికొత్త బాట: 2023 న్యూఢిల్లీ జీ20 సదస్సులో రూపుదిద్దుకున్న ఐఎంఈసీ ప్రాజెక్టుకు తాజా భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో అమిత ప్రాధాన్యం చేకూరింది. ఈ ప్రాజెక్టులో ప్రధానంగా రెండు మార్గాలున్నాయి.

తూర్పు కారిడార్ : భారత్‌ను అరేబియా సముద్రం మీదుగా గల్ఫ్ దేశాలతో అనుసంధానిస్తుంది. ఉత్తర కారిడార్ : గల్ఫ్ ప్రాంతాన్ని రైలు, రోడ్డు మార్గాల ద్వారా యూరప్‌తో నేరుగా కలుపుతుంది. షిప్–రైల్ సమగ్ర నెట్‌వర్క్ వల్ల కీలకమైన హోర్ముజ్ జలసంధి వంటి సున్నితమైన సముద్ర మార్గాలపై ఆధారపడటం తగ్గుతుంది. ఫలితంగా సరుకు రవాణా సమయం 40% మేర ఆదా కావడంతో పాటు రవాణా వ్యయం గణనీయంగా తగ్గుతుంది.

ఇరాన్‌కు హెచ్చరిక -- అరబ్ దేశాలకు భరోసా: ఐక్యరాజ్యసమితి వేదికగా గల్ఫ్ సహకార మండలి (జీసీసీ), అరబ్ నేతలతో నిర్వహించిన సమావేశంలో ట్రంప్ ప్రసంగిస్తూ.. అంతర్జాతీయ వాణిజ్య నౌకలపై ఇరాన్ ప్రేరేపిత దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రపంచ ఇంధన మౌలిక వసతులను ఇరాన్ ఆంక్షల నుంచి వేరు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. పైప్‌లైన్లు, రైల్వేల ద్వారా స్వతంత్ర రవాణా వ్యవస్థను నిర్మించడమే ఐఎంఈసీ లక్ష్యమని, దీనికి అమెరికా పూర్తి దన్నుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇరాన్ ఇప్పటికైనా దూకుడు తగ్గించుకోకపోతే తీవ్ర ఆర్థిక ఏకాకితనం తప్పదని హెచ్చరించారు.వాణిజ్య ముఖచిత్రంలో మార్పు: భారత్, యూఏఈ, సౌదీ అరేబియా, యూరప్‌లను కలిపే ఈ ప్రతిష్టాత్మక కారిడార్ భద్రతాపరంగానే కాక ఆర్థికంగానూ గేమ్ ఛేంజర్‌గా మారనుంది. ట్రంప్ తాజా ప్రకటనతో ఈ మెగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# రాబోయే శాసనమండలి ఎన్నికలపై పార్టీ నేతలందరూ దృష్టిసారించాలి

చెప్పారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాను రూపొందించే కార్యక్రమం ఇప్పుడు జరుగుతున్నదని, ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ నాయకుడూ పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రయత్నించాలన్నారు.నియోజకవర్గాల వారీగా పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు ఇతర నేతలు ఓటరు నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో పార్టీ అభ్యర్థి గెలిచేందుకు పుష్కలమైన అవకాశాలున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడేండ్లుగా అధికారంలో ఉండి యువతకు, ఉద్యోగులకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని, ఉద్యోగులు, నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశానిస్పృహలు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ ఇకపై ఏ ఎన్నికలోనూ గెలిచేలా కనిపించడంలేదన్నారు.తెలంగాణ వార్తలుబీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీలేదన్నారు. గెలిచేందుకు పుష్కలమైన అవకాశాలు బీఆర్ఎస్ అభ్యర్థికే ఉంటాయని, ఎన్నికల షెడ్యూల్ వచ్చే సమయానికి పార్టీ అభ్యర్థిని కూడా నిర్ణయిస్తుందని చెప్పారు. పార్టీ తరఫున పోటీచేసేందుకు అనేక మంది ముందుకు వస్తున్నారని, కొంత మంది అభ్యర్థిత్వాలను పార్టీ సీరియస్‌గా పరిశీలిస్తున్నదని చెప్పారు.

# బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా నిధులు



కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన చివరిసారిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సమీక్ష జరగడం, దళిత, గిరిజన వర్గాల భద్రత, సంక్షేమం పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న ఉన్నతమైన ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు.

ఐదేళ్లలో అట్రాసిటీ కేసులు తగ్గుముఖం..

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు క్రమంగా తగ్గుముఖం పట్టాయని అధికారులు సమావేశంలో వెల్లడించారు. అయినప్పటికీ.. కొన్ని నిర్దిష్ట జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో కేసుల తీవ్రత ఎక్కువగా నమోదవుతోందని ముఖ్యమంత్రికి ప్రాథమిక నివేదిక సమర్పించారు. దీంతో.. ఆయా గ్రామాలపై పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాలు కూడా క్రమం తప్పకుండా జరిగేలా చూడాలన్నారు. ఇటీవల జరిగిన షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడ నర్సుపై హత్యాచారం కేసులను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించి.. బాధిత కుటుంబాలకు వేగవంతంగా న్యాయం చేయాలన్నారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ఎల్లప్పుడూ సొంత బిడ్డల్లా ఆదరించిందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గతంలో పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించారని, ఆ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారమే ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గృహ నిర్మాణంలో విప్లవాత్మక మార్పుగా రాష్ట్రంలో 16 శాతం ఉన్న ఎస్సీ జనాభాకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రికార్డు స్థాయిలో 31 శాతం లబ్ధి చేకూర్చామని తెలిపారు.

అదేవిధంగా 10 శాతం ఉన్న ఎస్టీ జనాభాకు 17 శాతం ఇళ్లను కేటాయించామన్నారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు 3.48కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, తద్వా రా దళిత, గిరిజన, ఆదివాసీ కుటుంబాలకు నాణ్యమైన పౌష్ఠికాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.సంక్షేమ హాస్టళ్లకు నిరంతర నిధులు..

విద్య ఒక్కటే మానవ జీవితాలను పూర్తిగా మార్చగలదని, సామాజిక అసమానతలకు, అణిచివేత రుగ్మతలకు చదువే శాశ్వత పరిష్కారమని సీఎం రేవంత్ అన్నారు. అట్టడుగు వర్గాల పిల్లలను ఉన్నతవిద్య వైపు నడిపించేందుకు రాష్ట్రంలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న27.5 లక్షల మంది విద్యార్థులకు నిత్యం నాణ్యమైన అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు. పిల్లలను కేవలం చదువుకే పరిమితంచేయకుండా.. క్రీడలు, ఇతర రంగాల్లో ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా ప్రతి నెలా మొదటి వారంలోనే కాస్మొటిక్, మెస్ చార్జీలు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్య పదవులు ఇచ్చామని, స్పీకర్, ఉపముఖ్యమంత్రి, ముగు ?గరు మంత్రులు, ప్రభుత్వ విప్‌లుగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### బ్రెజిల్ అడవుల్లో హంతక ‘దోమ’..



బ్రెజిల్‌లో వరుస హత్యలకు పాల్పడుతూ పోలీసుల నుంచి తప్పించుకుంటున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. దట్టమైన అడవుల్లో దాక్కొని, పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు మహిళ వేషధారణలో తిరుగుతున్న 33 ఏళ్ల జొర్లాన్ లోప్స్ ద సిల్వాను ప్రత్యేక ఆపరేషన్‌లో అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈశాన్య బ్రెజిల్‌లోని పరైబా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో జొర్లాన్ వరుస హత్యలకు పాల్పడినట్లు దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు.గత మూడు నెలల్లో 16 మందిని హత్య చేసినట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. శివారు ప్రాంతాల్లోని వ్యక్తులను లక్ష్యంగా చేసుకున్న అనంతరం అడవుల్లోకి పారిపోయేవాడని, దీంతో పోలీసులు విస్తృతంగా గాలింపు చేపట్టారని వెల్లడించారు. పోలీసుల కంటపడకుండా ఉండేందుకు మహిళల దుస్తులు, విగ్గు, నెయిల్ పాలిష్ వంటి వాటిని ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. అతడి కదలికలపై అనుమానం వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో పలు వివరాలు వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. జొర్లాన్ స్థానిక క్రిమినల్ గ్యాంగ్‌తో సంబంధాలు కలిగి ఉన్నాడని, గతంలోనూ హత్యలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. అతడి శరీరాకృతి కారణంగా స్థానికులు ‘మస్కిటో’ (దోమ) అని పిలిచేవారని తెలిపారు.

# కాంగ్రెస్ వైఫల్యంతో రాష్ట్రంలో కరెంట్ సంక్షోభం

హైదరాబాద్, సెప్టెంబర్ 22

నాటి కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లపాటు అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్తు దిశగా నడిపిస్తే, ప్రస్తుత పాలకుల అసమర్థ విధానాల వల్ల రాష్ట్రంలో మళ్లీ విద్యుత్తు సంక్షోభం తలెత్తి అన్నదాతలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.: మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన, విద్యుత్తు, సాగునీటి నిర్వహణ,యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో నాసిరకం బొగ్గు వాడకం, రాజస్థాన్‌కు విద్యుత్తు ఇవ్వడం, ఏపీ సీఎం చంద్రబాబు, సీఎం రేవంత్‌రెడ్డి కృష్ణా నీళ్లపై చేస్తున్న రాజకీయంపై మీడియాతో పలు విషయాలు వెల్లడించారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

యాదాద్రి ప్లాంట్‌కు విఘాతం

యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వహణలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నదని హరీశ్ విమర్శించారు. ప్లాంట్ నిర్వహణకు అత్యంత నాణ్యమైన జీ10, జీ11 బొగ్గు అవసరం ఉంటే, అందుకు విరుద్ధంగా జీ 13, జీ 14 నాసిరకం బొగ్గును వాడుతూ యంత్రాల సామర్థ్యాన్ని నాశనం చేస్తున్నారని వాపోయారు. దీనికితోడు కొత్తగూడెంలో 800 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అర్థాంతరంగా నిలిచిపోయినా పాలకుల్లో చలనం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. థర్మల్ కేంద్రాల్లో కనీసం 45 రోజులకు సరిపడా నిల్వలు ఉండాలన్న నిబంధన ఉన్నా, గతంలో ఉన్న 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఏమయ్యాయో సమాధానం చెప్పాలని నిలదీశారు. బొగ్గు కొరతపై వాస్తవాన్ని పరిశీలించేందుకు తాను క్షేత్రస్థాయికి వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం వెనుక ఆంతర్యమేందని ప్రశ్నించారు.తెలంగాణ వార్తలు

4 వేల మెగావాట్లకు కేవలం 400 ఉత్పత్తి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో దేశంలోనే అరుదైన రీతిలో 4,000 మెగావాట్ల సామర్థ్యంతో ప్రతిష్ఠాత్మక యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మించారని హరీశ్ గుర్తుచేశారు.ప్రస్తుత ప్రభుత్వం పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోలేక కేవలం 400 మెగావాట్లకే పరిమితం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్లాంట్ పూర్తిస్థాయిలో పనిచేయకపోవడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో తీవ్ర విద్యుత్తు కొరత నెలకొన్న పరిస్థితుల్లో రాజస్థాన్ ప్రభుత్వంతో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం (పీపీఏ) కుదుర్చుకోవడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు.

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఎన్టీపీసీ ద్వారా తెలంగాణకు 1,600 మెగావాట్ల విద్యుత్తు ఇవ్వాల్సి



ఉన్నదని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో తొలి విడతగా 800 మెగావాట్ల కేంద్రాన్ని ఏర్పాటు చేయించి విద్యుత్తు పొందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎలాంటి అదనపు భారం లేని ఎన్టీపీసీ విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వద్దనుకున్నదో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం అందించిన విద్యుత్తులో కనీసం మూడో వంతు కూడా కాంగ్రెస్ ఇవ్వలేకపోతున్నదని హరీశ్ ఎద్దేవాచేశారు. రైతులకు కనీసం 7 నుంచి 8 గంటలు కూడా నిరంతర విద్యుత్తు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

# మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

వాకపల్లి, ఇసుకపల్లి, నాగులాపల్లి, కొండెవరం, యు. కొత్తపల్లి మండలంలోని తీర ప్రాంత ఆవాసాలకు చెందిన ప్రజలు తాగునీటి సరఫరా ఇబ్బందులు పై అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ సందర్భంలో నాగులాపల్లి మంచినీటి పథకాన్ని, వాకపల్లి చెరువును స్వయంగా పరిశీలించారు. గతంలో నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకం నిర్మించినప్పుడు మనిషికి 40 లీటర్ల తాగునీటి సరఫరా లక్ష్యంగా నిర్ధారించారు. అయితే నిర్మాణం చేపట్టినప్పటితో పోలిస్తే ఆవాసాల సంఖ్య, ప్రజల సంఖ్య గణనీయంగా పెరగడంతో వారి అవసరాలకు సరిపడా తాగునీటి సరఫరా కష్టసాధ్యంగా మారింది. సమస్యను గుర్తించిన పవన్ కళ్యాణ్ జేజేఎం–అమరజీవి జలధార నిధులతో తక్షణం నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకం పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు.

ఇంటేక్ వెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు మూడు 20 హెచ్‌పీ మోటార్లు ఏర్పాటు చేశారు. నవఖండరాడ నుంచి శుద్ధి చేయని నీటిని వాకపల్లి వరకు తరలించేందుకు 3.8 కిలోమీటర్ల మేర భారీ పైపు లైన్ వేశారు. నీటిని శుద్ధి చేసేందుకు రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన మైక్రో ఫిల్టర్ ఏర్పాటు చేశారు. దీంతోపాటు మూలపేట గ్రామంలో పాత పైపు లైన్ దెబ్బతినడంతో కొత్త పైపు లైన్ ఏర్పాటు చేశారు. సంపులు, ట్యాంకులు మొత్తాన్ని పునరుద్ధరించి నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేశారు. పిఠాపురం పర్యటనలో భాగంగా నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని సందర్శించి, ఆధునీకరించిన విభాగాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఆధునీకరణకు సంబంధించిన ఫోటో గ్యాలరీని వీక్షించారు. కొత్త వాటర్ పైప్ లైన్ మ్యాప్ ను పరిశీలించారు. యు. కొత్తపల్లి మండల పరిధిలోని 51 ఆవాసాలు, పిఠాపురం రూరల్ మండల పరిధిలోని ఒక ఆవాసానికి తాగునీటి కష్టాలు తీర్చారు. దాదాపు 97 వేల మందికి పైగా రోజుకు తలకు 55 లీటర్ల రక్షిత తాగునీటిని అందించే విధంగా తీర్చిదిద్దారు.

ల్యాబ్‌లో నీటి నాణ్యత పరీక్ష

గత పర్యటనలో గుర్తించిన లోపాలు, పునరుద్ధరణ ప్రక్రియలో నూతనంగా ఏర్పాటు చేసిన యంత్రాలు, పైపులు, సంపులను పవన్ కళ్యాణ్ పరిశీలించారు.

నాగులాపల్లి రక్షిత మంచినీటి పథకం నీటి సరఫరా మ్యాప్‌ను తిలకించారు. అనంతరం ల్యాబ్‌లో నీటి నాణ్యతను స్వయంగా పరీక్షించారు. నాగులాపల్లి రక్షిత మంచినీటి పథకానికి ప్రధాన నీటి వనరు అయిన చెరువుని పరిశీలించారు. తాగునీటి చెరువు చుట్టు పక్కల కాలుష్య కారకాలైన జలాలు ఏమైనా విడుదల అవుతున్నాయా? అని అధికారులను ఆరా తీశారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
బుధవారం 23-9-2026

# యాంజియోగ్రామ్ పరీక్ష అంటే ఏమిటి..

గుండెకు సంబంధించిన సమస్యలను గుర్తించేందుకు యాంజియోగ్రామ్ కీలకమైన పరీక్ష. అయితే యాంజియోగ్రామ్‌లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళాల్లో ఎలాంటి పెద్ద అడ్డంకులు కనిపించలేదని తేలినంత మాత్రాన గుండెకు సంబంధించిన అన్ని సమస్యలు లేవని భావించకూడదు. ముఖ్యంగా మహిళల్లో ఛాతిలో అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కారణం తెలియని అలసట వంటి లక్షణాలు ఉన్నప్పటికీ యాంజియోగ్రామ్ సాధారణంగా ఉండే సందర్భాలు కనిపిస్తాయి. దీనికి కారణం ప్రధాన రక్తనాళాల్లో కాకుండా గుండెలోని చిన్న రక్తనాళాల్లో సమస్యలు ఉండే అవకాశం ఉంది.

**గుండెకు రక్త ప్రసరణ తగ్గితే..**

గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ప్రధాన రక్తనాళాలను పెద్ద రహదారులతో పోలిస్తే, వాటి నుంచి విడిపోయే చిన్న రక్తనాళాలు చిన్న దారుల్లాంటివి. యాంజియోగ్రామ్ ప్రధాన రక్తనాళాల్లోని అడ్డంకులను స్పష్టంగా చూపిస్తుంది. అయితే గుండెకు ఎక్కువ ఆక్సిజన్ అవసరమైన సమయంలో ఈ చిన్న రక్తనాళాలు తగినంతగా విస్తరించవు. కొన్నిసార్లు రక్తనాళాలు తాత్కాలికంగా సంకోచించడం వల్ల కూడా గుండెకు రక్తప్రసరణ తగ్గుతుంది. దీనిని సూక్ష్మ రక్తనాళాల పనితీరులో లోపంగా పేర్కొంటారు. ప్రధాన రక్తనాళాల్లో పెద్ద అడ్డంకులు లేకపోయినా గుండెకు రక్తప్రసరణ సరిగా జరగని పరిస్థితిని ఐనోకాగా పిలుస్తారు. ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది.

**లక్షణాలు ఎలా ఉంటాయి..**

మహిళల్లో గుండె సమస్యల లక్షణాలు ప్రతిసారీ ఛాతినొప్పి రూపంలోనే కనిపించవు. నడిచేటప్పుడు లేదా మెట్లు ఎక్కేటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అసాధారణమైన అలసట, ఛాతిలో ఒత్తిడి, వీపు, భుజం, దవడ లేదా పై పొత్తికడుపులో అసౌకర్యం, వికారం, తల తిరగడం, గతంతో పోలిస్తే శారీరక సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు కూడా కనిపించే వీలు ఉంది. వీటిని చాలాసార్లు ఎసిడిటీ, ఒత్తిడి, నిద్రలేమి, రుతువిరతి లేదా రోజువారీ పనుల వల్ల కలిగే అలసటగా భావించే అవకాశం ఉంది. అయితే ఇలాంటి లక్షణాలు పదేపదే వస్తుంటే లేదా సాధారణ పనులపై ప్రభావం చూపుతుంటే వైద్యులను సంప్రదించడం అవసరం.

ఈ సమస్యలు ఉంటే..యాంజియోగ్రామ్ సాధారణంగా ఉన్నప్పటికీ గుండెకు సంబంధించిన ప్రమాదాలు పూర్తిగా తొలగిపోయినట్లు కాదు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక బరువు, శారీరక



శ్రమ లేకపోవడం, పొగతాగడం, కుటుంబంలో చిన్న వయసులోనే గుండెజబ్బుల చరిత్ర వంటి అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. మహిళల్లో వయసు పెరుగుతున్న కొద్దీ, ముఖ్యంగా మెనోపాజ్ దశకు చేరుకున్న తర్వాత కొన్ని ప్రమాద కారకాలు మరింత ప్రాధాన్యం సంతరించుకుంటాయి. యాంజియోగ్రామ్ తర్వాత కూడా లక్షణాలు కొనసాగితే చిన్న రక్తనాళాల పనితీరు, రక్తనాళాల సంకోచం వంటి ఇతర కారణాలను వైద్యులు పరిశీలిస్తారు. అవసరాన్ని బట్టి ప్రత్యేక పరీక్షలు చేయించి సరైన కారణాన్ని గుర్తించి చికిత్స అందించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

## పోలీసోళ్లు మనుషులా.. పశువులా..?

### వినయ్ భాస్కర్‌పై దాడిపై మహిళల ఆగ్రహం



। వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లోని పైకప్పు పెచ్చులు ఊడి గాయాలైన రోగుల పరిస్థితి తెలుసుకునేందుకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఎంజీఎం ఆసుపత్రిలో వెళ్లే క్రమంలో ఆయనను అడ్డుకున్న పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని తెలిసిందే. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వినయ్ భాస్కర్ కడుపులో తన్నారు. పోలీసులు కడుపులో తన్నారని, దాడిలో తన చేయి విరిగిందంటూ వినయ్ భాస్కర్ కంటతడి పెట్టుకున్నారు.కాగా ఈ ఘటనపై అక్కడే ఉన్న మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంజీఎం ఆసుపత్రి వద్ద వినయ్ భాస్కర్‌ను అడ్డుకొని దాడి చేసిన పోలీసుల తీరుపై మండిపడ్డారు. పోలీసులకేంది.. ఎందుకు ఆపాలి.. వాళ్లను ఎందుకు కొట్లాలి. పోలీసులు ఎందుకు ఆపాలి వాళ్లను.. మనుషులా.. దున్నపోతులా..? ఆయన మా న్యాయం మాకు చేస్తుండు..

పోలీసోళ్లు కొట్టుడు అవసరమా..? వీళ్లను తీసేయాలంటూ ఫైర్ అయ్యారు. పోలీసుల దురుసు ప్రవర్తనపై బీఆర్ఎస్ నేతలతోపాటు స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొందాం

**... వైసీపీని అధికారంలోకి తీసుకువద్దాం..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి..**





నంద్యాల,
కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.. స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని వైసీపీని అధికారంలోకి తీసుకువద్దామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. నంద్యాల పట్టణం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు నేటి సాయంత్రం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అనంతరం వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీఈసీ సభ్యుడు పీపీ నాగిరెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి, నంది రైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు ప్రహల్లాద రెడ్డి , గోస్పాడు మండల అధ్యక్షుడు ఆర్థర్ సైమన్, మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారని, కష్ట పడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలవేల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త యోధుల్లా ముందుకు వెళ్లాలని విజయాన్ని అందించాలని కోరారు. పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ పార్టీ ఐడీ కార్డులు అందజేస్తామని నాయకులు తెలిపారు.

## అన్ని ఎకరాలు ఎక్కడున్నయో చూపిస్తే అమ్ముకోనైనా అమ్ముకుంటా : జగదీష్ రెడ్డి



మాకు కాంగ్రెస్ పార్టీతోపాటు ఇంకొక ఆయన మోపయ్యిండు.. 'ఏబీఎస్ బాధాకృష్ణ' ఎందుకంటే నిన్న మాట్లాడిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవరు కూడా చెప్పలేదు.. నా దగ్గర ఇన్ని ఎకరాలు భూమి ఉందని నాకు కూడా తెలియదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడేటప్పుడు కూడా నాకు కేవలం 47 ఎకరాలుందని చెప్పిండు.. నిన్న మాట్లాడిన ఒక్కరు కూడా ఆరోపణలు చేయలేదు. కానీ ఇవాళ అందులో ఉందట.. నేను ఆ పేపర్ చదువలేదు కానీ.. నాకు ఆ పేపర్ చదివే అలవాటు కూడా లేదన్నారుమిత్రులు చెబుతున్నరు. నీకు తుంగతుర్తిలో 110 ఎకరాలుంది.. మునుగోడులో 80 ఎకరాలుంది.. ఇంకెక్కడెక్కడో ఉన్నయని ఒక పేపర్‌లో వచ్చిందని చెప్పారు. ఎందుకు ఒకటే నీతులు వల్లిస్తవ్ బాధాకృష్ణ. ఆదివారాలు, ఆదివారాలు ఒకటే రాస్తవ్.. నువ్వు రాస్తవో.. ఇంకొకరితో రాయిస్తవో నాకు తెల్వదు కానీ.. ఏం నీతి మాలిన పని అది అని ప్రశ్నించారు. ఎవరన్నా ఆరోపణ చేస్తే వేరు.. అవును నేను ఇంత తిరిగినా.. ఇన్ని సంవత్సరాల సీనియర్ రాజకీయ నాయకుడిగా ఉన్నా.. ఆ ఎండిపోయిన పొలాలను ప్రజలకు పోయి చూపిస్తున్నా.. ఒకనాడు నా వార్త నీ పేపర్‌లో కొంచెం కూడా రాదన్నారు.ఎందుకు ఎవడన్నా అనగానే అంత ప్రేమ పుట్టుకొస్తదేంది.. ఫ్రంట్ పేజీలో పెట్టి రాసినవట..

ఆ 110 ఎకరాలు ఎక్కడున్నయో.. 80 ఎకరాలు ఎక్కడున్నయో చూపించు.. కనీసం అమ్ముకోనైనా అమ్ముకుంటా వాటిని.. నీకు కూడా అడ్వర్టైజ్‌మెంట్ బాకీ ఉంది కొంత అది కూడా ఇస్తా.. చెప్పు హద్దులు ఎక్కడున్నయో.. ఎందుకు ఇలాంటి చెత్త పనులు, నీతి మాలిన పనులు.. కాంగ్రెస్ నాయకుల కంటే నువ్వెక్కువ బాధపడతావ్ ఎందుకు అని జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ రాధాకృష్ణ రాసే స్క్రిప్ట్ కాంగ్రెస్ సన్నాసులకు చదవడానికి రావడం లేదని, ఆయనే తిరిగి పేపర్‌లో రాస్తున్నాడని ఎద్దేవా చేశారు.

## ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి. పసరసిఐ దయాకర్.



గోవిందరావుపేట, సెప్టెంబర్ 22

మండల వారిది గ్రామాల్లో ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని పసర సిఐ దయాకర్ అన్నారు, మంగళవారం పస్రా రాంపూర్ శివారులోని రామకృష్ణ రైస్ మిల్ గణేష్ ఉత్సవాల సందర్భంగా ప సర సీఐ దయాకర్ను గణేష్ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోసన్మానించారు, అనంతరం సిఐ దయాకర్,ఎస్ఐ తాజొద్దీన్ మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగాసిఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఎలాంటి తగాదాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సిఐ సూచించారు,ప్రతి ఒక్క పండుగ కులమతాలకు అతీతంగా పండుగలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషం అన్నారు

## వారం రోజులపాటు వానలు..

### తెలంగాణ, ఏపీ సహా ఏడు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



తెలంగాణ సహా ఏడు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఇండియా మెటియోరోలాజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎండీ) ఆయా రాష్ట్రాలకు అలర్ట్ ప్రకటించింది. ఐఎండీ అంచనా ప్రకారం తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి.తెలంగాణ వార్తలువారం రోజులపాటు ఇదే తరహా వాతావరణం ఉండే ఛాన్స్ ఉంది. బంగాళాఖాతో ఈదురుగాలులు, తుపానులు సంభవించే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ సూచించింది. ఉత్తర భారత దేశానికి సంబంధించి జమ్మూ కాశ్మీర్, లదాక్ ప్రాంతాల్లో సెప్టెంబర్ 28 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ఉత్తరాఖండ్‌లో కూడా సెప్టెంబర్ 26–28 వరకు ఇదే తరహా పరిస్థితి ఉంటుంది. సెంట్రల్ ఇండియాకు సంబంధించి సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు మధ్యప్రదేశ్, విదర్భలలో వర్షాలు పడుతాయి.చత్తీస్‌గఢ్‌లో సెప్టెంబర్ 28 వరకు కూడా వర్షాలు పడుతాయి. ఒడిశా, ఝార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలోనూ భారీ వర్షాలు పడుతాయి. అనేక చోట్ల గంటకు 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, అసోం, మేఘాలయలలో కూడా వానలు పడుతాయి. దక్షిణ భారత దేశానికి సంబంధించి ఏపీ, కేరళ, తెలంగాణ, కర్ణాటకలలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

## భారీ డేటా చార్జీల నుంచి రిలీఫ్..

### తక్కువ ధరలో ప్లాన్స్ తీసుకురావాలన్న ట్రాయ్




బేసిక్ ఫీచర్ ఫోన్లు వాడేవారికి గుడ్‌న్యూస్ అందించింది కేంద్ర ప్రభుత్వం. ఈ ఫోన్లు వాడేవారికి ఇక నుంచి తక్కువ ధరలో ప్లాన్స్ తీసుకురావాలని టెలికం కంపెనీలను ట్రాయ్ (టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆదేశించింది. టెలికాం కన్స్యూమర్ ప్రొటెక్షన్ (13వ అమెండ్‌మెంట్) రెగ్యులేషన్స్, 2026ను అనుసరించి మార్గదర్శకాలు జారీ చేసింది. దేశంలో ఇప్పటికీ కోట్ల మంది వినియోగదారులు బేసిక్, ఫీచర్ ఫోన్లు వాడుతున్నారు.వీరిలో చాలా మందికి మొబైల్ ఇంటర్నెట్ వాడటం రాదు. అలాగే, ఎస్సెమ్మెస్‌లతో కూడా పెద్దగా పని ఉండదు. అయినప్పటికీ.. మొబైల్ రీచార్జ్ చేయాలంటే అన్నింటికీ కలిపి ఎక్కువ మొత్తం చెల్లించి రీచార్జ్ చేసుకోవాల్సిందే. కొన్నిసార్లు ఫీచర్ ఫోన్లు వాడే వారు కూడా మొబైల్ డాటాతో రీచార్జ్ చేసుకోవాల్సి వస్తుంది. దీంతో చాలా మంది యూజర్లు తమకు అవసరం లేని వాటికి కూడా డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే ట్రాయ్ స్పందించింది.ఈ అంశాన్ని గుర్తించిన ట్రాయ్.. ఫీచర్ ఫోన్ వినియోగదారులకు ఊరట కలిగించేలా నిర్ణయం తీసుకుంది. ఈ అంశంలో ఈ ఏడాది ఏప్రిల్ 7 నుంచి ప్రజల నుంచి వినతులు, సలహాలు తీసుకుంది. జూన్ వరకు ప్రజల నుంచి వేలాది స్పందనలు వచ్చాయి. వీటన్నింటినీ పరిశీలించిన ట్రాయ్.. తాజాగా చట్టానికి సవరణలు చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. వినియోగదారులకు ఉపయోగపడేలా, తక్కువ ధరలో, వారి అవసరాలకు అనుగుణంగా ప్లాన్స్ ప్రవేశపెట్టాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది.డాటా లేకుండా కాల్స్ చేసుకునేందుకు, ఎస్ఎంఎస్‌ల కోసమే ప్లాన్స్ తీసుకురావాలని ఆదేశించింది. దీని ప్రకారం పలు ప్లాన్స్‌ను 30 రోజుల వ్యాలిడిటీతో తీసుకురావాలి. అలాగే, ప్రతి నెలా ఒకే తేదీ వరకు వ్యాలిడిటీ ఉండేలా ప్లాన్స్ రూపొందించాలి. దీంతో వినియోగదారులు తమకు ఏది అవసరమో దాని కోసం మాత్రమే చెల్లించుకునే అవకాశం ఉంటుంది.

# తండ్రి--కొడుకుల పుట్టినరోజు ఒకే రోజు.. రెట్టింపైన ఆనందం

### సీనియర్ న్యాయవాది బల్ల మహేందర్ నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు

### కుటుంబ సభ్యులు, మిత్రుల సమక్షంలో సందడి

భూపాలపల్లి,సెప్టెంబర్ 22
తండ్రి, కొడుకుల పుట్టినరోజు ఒకే రోజు రావడం ఆ కుటుంబంలో రెట్టింపు ఆనందాన్ని నింపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది బల్ల మహేందర్, ఆయన కుమారుడు ధన్విన్ జన్మదినం ఒకే రోజు కావడంతో భూపాలపల్లి పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్‌లోని వారి నివాసంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తండ్రి--కొడుకులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఒకే రోజు ఇద్దరి పుట్టినరోజు కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల్లో ప్రత్యేక ఆనందం నెలకొంది. పలువురు ఆత్మీయులు వేడుకలకు హాజరై తండ్రి--కొడుకులకు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బల్ల మహేందర్ సీనియర్ న్యాయవాదిగా న్యాయరంగంలో సేవలందిస్తూ, అడిషనల్ గవర్నమెంట్ లీడర్‌గా, లీగల్ సెల్ చైర్మన్‌గా వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. న్యాయవృత్తితో పాటు సామాజిక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొంటున్నారని సన్నిహితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తండ్రి--కొడుకుల జన్మదినం ఒకే రోజు రావడం తమ కుటుంబానికి ఎంతో ప్రత్యేకమైన,



మరపురాని సందర్భమని ఆనందం వ్యక్తం చేశారు. ఇరువురూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని బంధుమిత్రులు ఆకాంక్షించారు.

# పట్టణంలో 24 నుండి 26 వరకు గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్ : పోలీస్ కమిషనర్ వెల్లడి..

నిజామాబాద్ సెప్టెంబర్ 22 : పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 24 ఉదయము 11నుండి 26 ఉదయం 11 వరకు పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఉత్సవాలు జరుగుచున్నందున కొన్ని ప్రాంతాలలో వాహనాలను దారి మళ్లింపు (ఁత్ఘుటటఆఘ ణఆజవతీంఆశీఅ) చేయడమైనదని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలియజేసారు. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వచ్చి వెళ్లే వాహనాలు,ఆర్టీసీ బస్సులు ముఖ్యంగా మాధవ నగర్ బైపాస్,కంటేశ్వర్ బైపాస్,రైల్వే అండర్ పాస్,ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ గుండా ఆర్టీసీ బస్టాండ్ చేరుకోవాలన్నారు.
బోధన్ వచ్చి వెళ్లే వాహనాలు,ఆర్టీసీ బస్సులు, అర్సపల్లి చౌరస్తాలో ఎడమవైపు తిరిగి,బైపాస్ గుండా ప్రయాణిస్తూ కొత్త కలెక్టరేట్, కంటేశ్వర్ బైపాస్,రైల్వే అండర్ పాస్,ఎన్టీఆర్ చౌరస్తా నుండి బస్టాండ్ చేరుకోవాలని,తిరిగి ఇదే దారిలో బోధన్ కు వెళ్లాలన్నారు.
ఆర్మూర్ వైపు నుండి నిజామాబాద్ బస్టాండు,ఇతర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాలు కంటేశ్వర్ బైపాస్ చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి నేరుగా రైల్వే అండర్ పాస్,ఎన్టీఆర్ "టీ" జంక్షన్ వద్ద కుడి వైపుకు తిరిగి,రైల్వే స్టేషన్ ముందరి నుండి బస్టాండ్ చేరుకోవాలని,ఇదే దారిని ఉపయోగిస్తూ ఆర్మూర్ వైపు తిరిగి వెళ్ళవచ్చుని తెలిపారు.
బాన్సువాడ,వర్ని వైపు నుండి వచ్చి తిరిగి వెళ్లే ఆర్టీసీ బస్సు,ఇతర వాహనాలు నిజామాబాద్ లోని వర్ని చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి కుడి వైపుకు తిరిగి ఆర్.ఆర్ చౌరస్తా గుండా పులాంగ్ చౌరస్తా, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా,కోర్ట్ చౌరస్తా,ఎన్టీఆర్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ ముందర నుండి బస్టాండ్ చేరుకోవాలని,ఇదే దారిని ఉపయోగించి తిరిగి వెళ్లాలన్నారు.
భారీ వాహనాలకు ముఖ్యమైన సూచన: భారీ వాహనాలు ఎట్టి పరిస్థితిలో 24న 11 గంటల నుండి 26న ఉదయం 11 గంటల వరకు నగరంలో ప్రవేశించరాదన్నారు.
కంటేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఎత్తు,ముఖ్యంగా రైల్వే అండర్ పాస్ యొక్క ఎత్తు రోడ్డు నుండి 13 ఫీట్లు ఉన్నందున, విషయాన్ని గమనించి "13 ఫీట్ల లోపల" ఉండే గణపతి విగ్రహాలు మాత్రమే కంటేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఉపయోగించాలని,




అదేవిధంగా 13 ఫీట్లు మించిన గణపతి విగ్రహాలు,13 ఫీట్లు మించిన గణపతి విగ్రహాలు ముఖ్య శోభాయాత్ర, రథము వెళ్ళిన తరువాత రైల్వే ఫ్లైఓవర్ను ఉపయోగించుకొని వెళ్లాలని తెలిపారు.
పట్టణ ప్రజలు విషయాన్ని గమనిస్తూ వారి యొక్క ప్రయాణాలు కొనసాగించాలని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. వారి విజ్ఞప్తి చేసారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి:అర్బన్ మాజీ ఎమ్మెల్యే..

నిజామాబాద్ సెప్టెంబర్ 22 :
మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల డిమాండ్ చేశారు.
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్/అవ ుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఎలక్ట్రీషియన్లు, లైన్‌మెన్లు,పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు,వాటర్ సెక్షన్ సిబ్బంది గత ఐదు రోజులుగా ధర్నా చౌక్‌లో చేపట్టిన సమ్మెకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల హాజరై తన పూర్తి మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మున్సిపల్ కార్మికులు తన కుటుంబ సభ్యులతో సమానమని,వారి సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే జీవో 52ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఇస్తున్న 19,500 వేతనాన్ని పెంచి,కనీస వేతనంగా ?26,000 అందించాలని కోరారు.
ప్రతి నెలా 1 - 5 వ లోపు వేతనాలు చెల్లించాలని,రాత్రి వేళల్లో విధి నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా




మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఐడెంటిటీ కార్డులు (×ణ ఝతీంం) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే వారి అంత్యక్రియల కోసం ?20,000 తక్షణ సాయం అందించాలని,మృతుల కుటుంబ సభ్యులకు (వయోపరిమితి సడలించి) ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వినాయక చవితి ఉత్సవాల వేళ వీధిదీపాలు వెలగక నగరం అంధకారంలోకి వెళ్లే పరిస్థితి వచ్చిందని,దీనివల్ల ప్రజలకు, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని గుర్తుచేశారు.ప్రాణాలకు తెగించి కోవిడ్ సమయంలో సేవలు అందించిన మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం దయతో వ్యవహరించాలని,కార్మికుల సమ్మె వల్ల నగరంలో



పారిశుధ్యం,విద్యుత్ దీపాలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను తీర్చాలని కోరారు.
కార్మికులు కోరుతున్న డిమాండ్లు న్యాయమైనవని, అధికారులు - ప్రభుత్వం వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ - మున్సిపల్ కమిషనర్ చర్చలు జరిపి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గణేష్ బిగాల డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో,పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నూడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్,నవీద్ ఇక్బాల్,జగత్ రెడ్డి,అబ్దుల్ మతీన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1 న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం..

నిజామాబాద్ సెప్టెంబర్ 22 : జిల్లాలోని వయోవృద్ధులకు తెలియజేయునదేమనగా,ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2026 సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులను, వయోవృద్ధుల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులు,సంస్థలు, సంఘాలు,స్వచ్ఛంద సంస్థలను రాష్ట్రస్థాయిలో సన్మానించేందుకు మూడు విభాగాలలో ప్రతిపాదనలు స్వీకరించబడునని,మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారిని,శ్రీమతి సౌందర్య పత్రికా ప్రకటనలో తెలియజేశారు. 1) వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులు: సామాజిక సేవ,సమాజాభివృద్ధి, విద్యాబోధన,వైద్య ఆరోగ్య సేవలు,కళలు,సాహిత్యం, సంస్కృతి,క్రీడలు,వ్యవసాయం, శాస్త్ర సాంకేతిక రంగం, ప్రజాసేవ,పర్యావరణం,ఇతర రంగాల్లో విశేష సేవలు అందించిన వయోవృద్ధులు.



2) వయోవృద్ధుల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులు: వయోవృద్ధుల రక్షణ, సంక్షేమం, హక్కులు, గౌరవం, ఆరోగ్య సంరక్షణ,వైద్య సహాయం,సామాజిక భద్రత, న్యాయ సహాయం,నిరాదరణ మరియు వేధింపుల నివారణతోపాటు వారి శారీరక, మానసిక,సామాజిక సంక్షేమం కోసం నిరంతరం సేవలు అందిస్తున్న వ్యక్తులు. 3) వయోవృద్ధుల కోసం సేవలు అందిస్తున్న సంస్థలు/స ంఘాలు: వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ,రక్షణ,సాధికారత కోసం నిరంతరంగా వినూత్నమైన, ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్న




వయోవృద్ధుల సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు,ఇతర సంస్థలు.నామినేషన్ ప్రతిపాదనలతో పాటు నామినీకి సంబంధించిన పూర్తి వివరాలు,అందించిన సేవల వివరాలు,సాధించిన ప్రగతి, విజయాలు,సేవల వివరాలు,పొందిన అవార్డులు - ప్రశంసలు,సంబంధిత ధ్రువపత్రాలు,ఫోటోలు,ఇతం రూం నం. 17, కార్యాలయము నందు సమర్పించవలయును. గడువు అనంతరం అందిన నామినేషన్లు,అసంపూర్ణ వివరాలతో లేదా సరైన ఆధారాలు లేకుండా సమర్పించిన నామినేషన్లు పరిగణనలోకి తీసుకోబడవని తెలిపారు.

## జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి..

నిజామాబాద్ నారద సెప్టెంబర్ 22 : జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ స్కూల్స్ లో 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ప్రెస్ క్లబ్ కమిటీ చేసిన కృషి ఫలించింది. 75 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ డిఈఓ సర్క్యులర్ జారీ చేశారు. కాపీ జిరాక్స్ ని ప్రెస్ క్లబ్ లో ఇస్తామని తెలిపారు. మీ పిల్లల్ని చదివిస్తున్న స్కూల్స్ లో ఈ లెటర్ చూపించి ఫీజు రాయితీ చేయనుకోగలరన్నారు.
ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కి జర్నలిస్టు పిల్లలకు ప్రయివేట్ స్కూల్స్ లో ఫీజు రాయితీ కల్పించాలని వినతి పత్రం ఇచ్చిన వెంటనే స్పందించారని, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ తరఫున జర్నలిస్టు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్‌ను తొలగించాలి

- కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతిపై ఎల్తూరి సాయికుమార్ ఆరోపణలు
- సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిక




హనుమకొండ,సెప్టెంబర్ 22 (నారద)
కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ (ూాఖ) హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ ఆరోపించారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.
మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరిన సమయంలో ప్రిన్సిపాల్ విద్యార్థులనే భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తాను మహిళా ప్రిన్సిపాల్‌నని పేర్కొంటూ విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు.
విద్యార్థులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు), స్కాలర్‌షిప్‌లు, ప్రొఫెషనల్, నాన్‌ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించిన నిబంధనలపై విద్యార్థుల్లో గందరగోళం నెలకొనేలా మాట్లాడుతున్నారని సాయికుమార్ విమర్శించారు. ప్రొఫెషనల్, నాన్‌ప్రొఫెషనల్ కోర్సులకు తేడా లేకుండా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రావని చెప్పడం వల్ల విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.
అలాగే, ప్రిన్సిపాల్ సమయపాలన పాటించడం లేదని, తనకు అనుకూలమైన సమయంలో కళాశాలకు వస్తున్నారని ఆయన ఆరోపించారు. కళాశాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులకు కనీస మర్యాద ఇవ్వడం లేదని అన్నారు.
ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు తమ విద్యను కొనసాగించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని సాయికుమార్ కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు వారి సమస్యలను సానుకూలంగా వినాలని సూచించారు.
ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నెలకొన్న పరిస్థితులపై కాకతీయ యూనివర్సిటీ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించకపోతే స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని ఎల్తూరి సాయికుమార్ హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థి నాయకులు శివకుమార్, రాజ్‌కుమార్, అభిలాష్, నాగరాజు, బంటి, సుఖేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ పదవుల భర్తీకి కాంగ్రెస్‌లో దరఖాస్తుల వెల్లువ

వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 22 (నారద):
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఓబీసీ విభాగం జిల్లా, మండల, డివిజన్ స్థాయి పదవుల భర్తీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఆయా పదవులను ఆశిస్తున్న నాయకులు, కార్యకర్తల నుంచి అధికారికంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంగళవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఓబీసీ రాష్ట్ర నాయకులు, వరంగల్ జిల్లా ఓబీసీ విభాగం ఇంచార్జులు జిల్లాపల్లి పరమేష్, డివిజన్ స్థాయి పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

# టీబీ ముక్త్ భారత్ కోసం సమష్టిగా కృషి చేయాలి

- స్క్రీనింగ్ క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలి
- హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- అధికారులకు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశం
- టీబీ బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

హనుమకొండ, సెప్టెంబర్ 22

టీబీ ముక్త్ భారత్ లక్ష్య సాధనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమష్టిగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్ క్యాంపులను పకడ్బందీగా నిర్వహించి, టీబీ లక్షణాలు ఉన్న వారిని ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు, టీబీ కేసుల గుర్తింపు, స్క్రీనింగ్, చికిత్స తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. టీబీ నియంత్రణలో క్షేత్రస్థాయి స్క్రీనింగ్ అత్యంత కీలకమన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారిని వీలైనంత త్వరగా గుర్తించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, అనుమానితులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందేలా చూడాలన్నారు.టీబీ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యాధిని ముందస్తుగా గుర్తించడం ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించడంతో పాటు వ్యాప్తిని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. టీబీ నిర్మూలన లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య విభావరి...





అభ్యుదయం – కూకట్ పల్లి ( సెప్టెంబర్ 22). కూకట్పల్లి లోని వివేకానంద నగర్ కాలనీ అపార్ట్మెంట్స్ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీహాల్ లో నెలకొల్పిన వినాయక మండపంలో మయూరి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య విభావరి కార్యక్రమం నిర్వహించారు. అకాడమీ నిర్వాహకులు శ్రీదేవి, నందిత పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థినిలు, చిన్నారులు ప్రత్యేక వేశాధారణలతో ఆధ్యాత్మిక పాటలు, రామదాసు, అన్నమాచార్య కీర్తనలు, గణపతి పాటలకు నృత్యాలు చేసి ఆకట్టుకున్నాయి. విష్ణువు, శివుడు, జగన్మాత వేశాధారణలతో చిన్నారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అసోసియేషన్ సభ్యులు చేతుల మీదుగా నృత్యకారులకు బహుమతులు ప్రధానం చేశారు.

## :బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి పంపిణీ




అభ్యుదయం – కూకట్ పల్లి (సెప్టెంబర్ 22): కూకట్ పల్లి ఐడియల్ లేక్ వద్ద బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు.ఫౌండేషన్ ఫౌండర్ అజయ్ రాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ.. ఐడియల్ లేక్ చుట్టుపక్కల మంచినీరు అందించే దుకాణాలు లేకపోవడంతో సందర్శకుల సౌకర్యార్థం తమ వంతు సహాయంగా ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు..బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఎసిపి నరేష్ రెడ్డి అభినందించారు.

# కొడకండ్ల రెసిడెన్షియల్ మహిళా ఫ్యాకల్టీకి వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

- పరీక్షలు, సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినా విధుల్లోకి తీసుకోరా?
- పాత పురుష ఫ్యాకల్టీనే కొనసాగించడంపై అభ్యంతరం
- ట్రైస్ కార్యదర్శికి తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వినతి

హైదరాబాద్, సెప్టెంబర్ 22

జనగామ జిల్లా కొడకండ్ల తెలంగాణ గురుకుల (ట్రైస్) విద్యాలయంలో తొమ్మిది మంది అవుట్‌సోర్సింగ్ మహిళా ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ట్రైస్ కార్యదర్శికి లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జిలుకర రవికుమార్ మాట్లాడుతూ.. కొడకండ్ల గురుకుల విద్యాలయంలో తొమ్మిది మంది మహిళా ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ కోసం జనగామ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ద్వారా ఆగస్టు 17న పత్రికా ప్రకటన జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులు అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించడంతో పాటు ధ్రువపత్రాల పరిశీలన (సర్టిఫికెట్ వెరిఫికేషన్) ప్రక్రియను కూడా పూర్తి చేశారని పేర్కొన్నారు.

అయితే, నియామక ప్రక్రియలో భాగంగా పరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన పూర్తయినప్పటికీ ఎంపికైన మహిళా అభ్యర్థులకు ఇప్పటివరకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వకపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా ఫ్యాకల్టీ నియామక ప్రక్రియ చేపట్టిన తర్వాత కూడా గతంలో పనిచేసిన పురుష ఫ్యాకల్టీనే కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అర్హత సాధించిన మహిళా అభ్యర్థులకు ఉద్యోగ



అవకాశాలు కల్పించకుండా నియామక ప్రక్రియను జాప్యం చేయడం సరికాదన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

ట్రైస్ ఉన్నతాధికారులు ఈ అంశంపై తక్షణమే స్పందించి, నియామక ప్రక్రియకు సంబంధించిన పరిస్థితిని పరిశీలించాలని కోరారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన మహిళా ఫ్యాకల్టీ అభ్యర్థులకు నిబంధనల ప్రకారం వెంటనే నియామక, పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేసి విధుల్లోకి తీసుకోవాలని జిలుకర రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# వినయ్ భాస్కర్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## మెడికో-లీగల్ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేయాలి: మాజీ ఎంపీ వినోద్ కుమార్

హన్మకొండ సెప్టెంబర్ 22

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌పై జరిగినట్లు పేర్కొంటున్న దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ పోలీసులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

దాస్యం వినయ్ భాస్కర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల నివేదికతో పాటు మెడికో–లీగల్ నివేదికను పరిగణనలోకి తీసుకుని, చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని వినోద్ కుమార్ కోరారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, ప్రత్యక్ష సాక్షులు, అందుబాటులో ఉన్న వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించి బాధ్యులను గుర్తించాలని ఆయన సూచించారుఈ విషయంపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ



చేయాలని మాజీ ఎంపీ కోరారు. ప్రజాప్రతినిధులపై దాడులు జరిగాయనే ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా, ఫిర్యాదులు మరియు వైద్య నివేదికల ఆధారంగా చట్టపరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సుదీర్ఘంగా పోరాటం చేశారని వినోద్ కుమార్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధ పాలన, శాంతియుత వాతావరణం తెలంగాణ సమాజానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అలాంటి రాష్ట్రంలో ప్రజాప్రతినిధులపై దాడులు జరిగాయని ఆరోపణలు రావడం, శారీరకంగా ఇబ్బందులకు గురిచేశారనే ఫిర్యాదులు రావడం ఆందోళనకర అంశమని అన్నారు.వినయ్ భాస్కర్‌పై జరిగినట్లు పేర్కొంటున్న ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అసలు ఏం జరిగిందనే విషయాన్ని స్పష్టంగా నిర్ధారించాలని ఆయన కోరారు. ఎవరి ప్రమేయం ఉన్నా, విచారణలో ఆధారాలు బయటపడితే వారికి వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ ఘటనపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాలని, బాధితుడి వాంగ్మూలం, వైద్య నివేదిక, మెడికో–లీగల్ నివేదికతో పాటు అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ పోలీసులను కోరారు. పోలీస్ కమిషనర్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, సమగ్ర విచారణకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మాదిగ ఉద్యోగుల జోలికి వస్తే సహించేది లేదు

## ప్రొఫెసర్ ఎల్.పీ. రాజ్‌కుమార్, డా. మంథని శంకర్‌పై అసత్య ప్రచారాన్ని ఆపాలి

### వీసీ, రిజిస్ట్రార్‌కు విద్యార్థి సంఘాల వినతి

కె యు క్యాంపస్,సెప్టెంబర్ 22

కాకతీయ యూనివర్సిటీలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకులు, ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలను సహించేది లేదని విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ప్రొఫెసర్ ఎల్.పీ. రాజ్‌కుమార్, కాంట్రాక్ట్ అధ్యాపకులు డా. మంథని శంకర్‌పై స్పాట్ వాయిస్ ఆన్‌లైన్ పత్రికలో అసత్య కథనాలు ప్రచురిస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మేరకు కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్‌లను కలిసి విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. స్పాట్ వాయిస్ ఆన్‌లైన్ పత్రికను అడ్డుపెట్టుకుని ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకులపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగుతున్న వ్యక్తి ఇలాంటి చర్యలకు పాల్పడటం యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు.ప్రొఫెసర్ ఎల్.పీ. రాజ్‌కుమార్, డా. మంథని శంకర్‌లపై యూనివర్సిటీ రిజిస్ట్రార్ నియమించిన కమిటీలో ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి సభ్యుడిగా ఉన్నారని, కమిటీలో చర్చకు వచ్చిన అంశాలు స్పాట్ వాయిస్ ఆన్‌లైన్ పత్రికలో



ప్రచారం అవుతున్నాయని విద్యార్థి నాయకులు ఆరోపించారు. కమిటీలో సభ్యుడిగా ఉన్న వ్యక్తి గోప్యంగా ఉండాల్సిన అంశాలను బయటకు వెల్లడిస్తున్నారనే ఆరోపణలపై యూనివర్సిటీ అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.అలాగే, గతంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన పరిశోధక విద్యార్థిని వేధించిన ఆరోపణలపై ప్రొఫెసర్ మామిడాల ఇస్తారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైందని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి నేపథ్యం ఉన్న వ్యక్తిని సంబంధిత కమిటీలో సభ్యుడిగా నియమించడంపై యూనివర్సిటీ ఉన్నతాధికారులు పునరాలోచించాలని కోరారు.

మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. స్పాట్ వాయిస్ ఆన్‌లైన్ పత్రికలో ప్రచురితమైన కథనాలపై వాస్తవాలను పరిశీలించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వీసీ, రిజిస్ట్రార్‌ను కోరారు.

# పేషెంట్ల సహాయకుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్ ప్రారంభం

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమక్షంలో ప్రారంభం**



హనుమకొండ, సెప్టెంబర్ 22
ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అన్ని వసతులతో కూడిన వెయిటింగ్ హాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పేషెంట్ల సహాయకుల వెయిటింగ్ హాల్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వైద్యశాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు ఏళ్ల తరబడి సరైన వెయిటింగ్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మెప్మా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వెయిటింగ్ హాల్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. రోగుల సహాయకులు సౌకర్యవంతంగా వేచి ఉండేందుకు అవసరమైన వసతులను ఇందులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**ఆసుపత్రితో నాకు ప్రత్యేక అనుబంధం**

హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రితో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. తాను కూడా ఇదే ఆసుపత్రిలో జన్మించానని గుర్తుచేసుకున్నారు. ఈ ఆసుపత్రికి ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉందని, అనేక మంది ప్రముఖులు, మేధావులు ఇక్కడే జన్మించారని పేర్కొన్నారు.
ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు, సౌకర్యాలు అందేలా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓలు, పీపీపీ యూనిట్ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్, మదర్ మిల్క్ బ్యాంక్ సిబ్బంది, పేషెంట్ల సహాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి.

**విద్యార్థులకుఇంగ్లీష్ మీడియం బోధనలు బోధించాలి.**
**మరుగుదొడ్లు నిర్మించాలి.**
**ఎస్ఎఫ్ఐరాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్**




గోవిందరావుపేట, సెప్టెంబర్ 22( నారద )
గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధనలో బోధించాలని, విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని అన్నారు, మండలంలోనిమాలగడ్డ, పసర ఎస్టీ కాలనీలలో సుమారు 20 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండటం వల్ల విద్యార్థుల కు పై చదువులపై ప్రభావం పడే పరిస్థితి ఉందని నెలకొంటుందని ఆయన తెలిపారు . విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగాప్రత్యేక తరగతి ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడాలని తద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు,

# ఆ నోటీసులకు కారణం ఏంటి..

## ఈసీకి సుప్రీం ప్రశ్న



ఢిల్లీ , ఢిల్లీ సర్ ప్రక్రియలో భాగంగా లాజికల్ డిస్క్రిపెన్సీస్ కేటగిరీ కింద ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులపై సుప్రీం కోర్టు ఈసీపై పలు ప్రశ్నలు సంధించింది. ఏ ప్రాతిపదికన ఈ నోటీసులు జారీ చేస్తున్నారని ఈసీని ప్రశ్నించింది. ఈ కేటగిరీపై స్పష్టత ఇవ్వాలని చెప్పింది. సర్ నోటీసులపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్లపై వివరణ ఇవ్వాలని ఈసీని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాలా బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది.
ఢిల్లీ సర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. సర్ ప్రక్రియ కింద ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసుల్లో స్పష్టమైన కారణాలు పేర్కొనట్లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషన్ పేర్కొన్నారు. ఏ ప్రాతిపదికన ఓటర్లకు లాజికల్ డిస్క్రిపెన్సీ కేటగిరీ కింద నోటీసులు జారీ చేస్తున్నారని ప్రశ్నించారు. ఓటర్ల నుంచి ఏయే పత్రాలు, వివరాలను ఈసీ ఆశిస్తున్నదో కూడా స్పష్టత లేదని అన్నారు. సాధారణ ఓటర్ల వద్ద పరిమితమైన డాక్యుమెంట్స్ మాత్రమే ఉంటాయని చెప్పారు. చాలామంది దగ్గర ప్రాథమిక వివరాలున్న ప్రధాన డాక్యుమెంట్‌గా ఆధార్ కార్డు మాత్రమే ఉంటోందని చెప్పారు.
ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా ప్రజలు అప్పటికే వయసు, నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన నేపథ్యంలో మళ్లీ అదనపు వివరాల నిర్ధారణకు డాక్యుమెంట్స్ ఎందుకు సమర్పించాలని ప్రశ్నించారు. నివాసం మార్పు పేరిట ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి అనేక మంది పేర్లు తొలగించారని చెప్పారు. ఇందుకు అనుసరించిన పద్ధతిపై సందేహాలు లేవనెత్తారు.
ఈ విషయాలపై ఈసీ తరఫున సీనియర్ అడ్వొకేట్ డీఎస్ నాయుడు వాదనలు వినిపించారు. ప్రతి నోటీసుకు వెనక గల కారణాన్ని ఈసీ పేర్కొంటుందని ఆయన చెప్పారు. పిటిషనర్లు లేవనెత్తున్న అంశాలు వారు భావిస్తున్నంత తీవ్రమైనవి కావని అన్నారు. మరోవైపు సర్ ప్రక్రియ డెడ్‌లైన్‌ను అవసరమనుకుంటే పొడిగించేందుకు ఈసీ సుముఖంగానే ఉందని కూడా చెప్పారు. చట్టంలో పేర్కొన్న ప్రక్రియకు భిన్నంగా ఒక్కరి ఓటు కూడా తొలగించబోమని హామీ ఇచ్చారు. ఓటర్ల సహాయం కోసం ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు, వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేశామని కూడా చెప్పారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు స్పందిస్తూ నోటీసులు జారీ చేస్తున్న విధానంపై ఈసీని వివరణ కోరింది. యాంత్రికంగా నోటీసులు జారీ అవుతున్నాయా? అని ప్రశ్నించింది. నోటీసులకు గలకారణాలను ఈసీ ఓటర్లకు తగిన విధంగా అందిస్తోందా? అని ప్రశ్నించింది. లాజికల్ డిస్క్రిపెన్సీ అంటే ఏంటో వివరించాలని కూడా చీఫ్ జస్టిస్ ఈసీని కోరారు. అసలు ఈ కేటగిరీలో నోటీసులు ఎలా జారీ చేస్తున్నారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని అన్నారు.

# అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్



హైదరాబాద్, సెప్టెంబర్ 22: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్. లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాసేపట్లో ఆయనను కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి హైదరాబాద్ ఎర్రగడ్డలోని లక్ష్మీభాస్కర్ నివాసంతో పాటు మరో 7 ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి, మణికొండ, పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో ఆయనకు ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. అలాగే యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట్‌లో నాలుగు ఓపెన్ ప్లాట్లతో పాటు విశాఖపట్నంలో 800 చదరపు గజాల ఓపెన్ ప్లాట్ గుర్తించామని చెప్పారు. అలాగే బ్యాంకు ఖాతాల్లో రూ. 41లక్షలు, పోస్టాఫీసులో రూ. 12 లక్షలు డిపాజిట్ల రూపంలో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇక ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో రూ. 35 లక్షలు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ. 29.55 లక్షలు పెట్టుబడులు పెట్టినట్లు కనుగొన్నామని ఏసీబీ అధికారులు వివరించారు.
దీంతో పాటు 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారమని ఏసీబీ అధికారులు తెలిపారు. జాగ్వార్, ఆడీ, టాటా నెక్సాన్ సహా 3 కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా వంటి నాలుగు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు గుర్తించారమని అన్నారు. సుమారు రూ. 5 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు ఉన్నాయని కూడా చెప్పారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రకారం లక్ష్మీభాస్కర్ మొత్తం ఆస్తుల విలువ రూ. 6.13 కోట్లు ఉంటుందని లెక్కించామని పేర్కొన్నారు. వివాదంలో ఉన్న ఓ ఫ్లాట్ కొనుగోలుకు రూ. 1.30 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు తమ సోదాల్లో గుర్తించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అలాగే తన సన్నిహితులకు రూ. 1.33 కోట్లు అప్పుగా లక్ష్మీభాస్కర్ ఇచ్చినట్లు గుర్తించామన్నారు. ఆయన అదనపు ఆస్తులపై వెరిఫికేషన్ కొనసాగుతోందని ఏసీబీ అధికారులు వివరించారు.

# ఫోన్ టెంపర్డ్ గ్లాస్‌పై కొత్త రూల్.



స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ప్రొటెక్టర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. నాణ్యత లేని స్క్రీన్ ప్రొటెక్టర్లను నియంత్రించేందుకు కేంద్రం వీటికి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేసింది. ఈ నిబంధనలు 2027 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.
స్థానిక సంస్థలు ఎన్నికల్లో తగ్గేదేలే: మంత్రి లోకేశ్
విరుల సోయగం.. రెండో సీజన్‌కు ఊటీ సిద్ధం
సబ్బులు, షాంపూలు, టూత్‌పేస్టులపై వెజ్, నాన్‌వెజ్ గుర్తులు..
మహిళ వేషంలో సీరియల్ కిల్లర్.. మారుమూల అడవులే అతడి అడ్రస్
శాప్ కార్యాలయంలో గురువులపై దాడి.. ఆరు కేసులు నమోదు
శ్రామికుణ్ని వరించిన అదృష్టం.. గంటలో కోటీశ్వరుడిగా మార్చిన ల
ఓయో రూమ్‌లో మహిళ దారుణ హత్య.. ప్రియుడు పరార్..
తిరుమల నడకమార్గంలో చెట్టుపై చిరుత.. భక్తుల పరుగో పరుగువిద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని ప్రారంభించిన సీఎం విజయ్
విద్యుత్ డిమాండ్ బాగా పెరిగింది.. అంతరాయాలు లేకుండా చేస్తున్
డీజే దరువు.. గుండెల్లో బరువు
స్థానిక ఎన్నికల్లో జనసేన గౌరవం తగ్గకుండా చూస్తా: పవన్ కల్యాణ
స్థానిక సంస్థలు ఎన్నికల్లో తగ్గేదేలే: మంత్రి లోకేశ్
12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల.. పూర్తి వివరాల
విరుల సోయగం.. రెండో సీజన్‌కు ఊటీ సిద్ధం
సబ్బులు, షాంపూలు, టూత్‌పేస్టులపై వెజ్, నాన్‌వెజ్ గుర్తులు..
మహిళ వేషంలో సీరియల్ కిల్లర్.. మారుమూల అడవులే అతడి అడ్రస్
శాప్ కార్యాలయంలో గురువులపై దాడి.. ఆరు కేసులు నమోదు
శ్రామికుణ్ని వరించిన అదృష్టం.. గంటలో కోటీశ్వరుడిగా మార్చిన ల
ఓయో రూమ్‌లో మహిళ దారుణ హత్య.. ప్రియుడు పరార్..
తిరుమల నడకమార్గంలో చెట్టుపై చిరుత.. భక్తుల పరుగో పరుగు
విద్యుత్ డిమాండ్ బాగా పెరిగింది.. అంతరాయాలు లేకుండా చేస్తున్
డీజే దరువు.. గుండెల్లో బరువు
సెప్టెంబరు 21న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. భారత్‌లో తయారు చేసే లేదా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్క్రీన్ ప్రొటెక్టర్లు నిర్దేశించిన ప్రమాణాలను పాటించాల్సి ఉంటుంది.

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు..

పసిడికి మార్కెట్లో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే పసిడి ధరలు గత కొంత కాలం నుంచి పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. జూన్ నెల ప్రారంభంలోనే భారత దేశంలో బంగారం ధరలు భారీ ఎత్తున పెరిగాయి. ఉంటుంది. అయితే పసిడి ధరలు గత కొంత కాలం నుంచి పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే.
గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. జూన్ నెల ప్రారంభంలోనే బంగారం ధరలు భారీ ఎత్తున పెరిగాయి. తాజాగా 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 11 పెరిగి రూ. 9,917గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 10 పెరిగి రూ. 9,090గా ఉంది.



# ఇకపై హైదరాబాద్‌లో రాఫెల్ విడిభాగాల తయారీ..

హైదరాబాద్‌లోని తయారీ కేంద్రం నుంచి రాఫెల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలక విడిభాగాలను తయారు చేయనుంది. 2028 నాటికి రాఫెల్ విడిభాగాలు తయారయ్యేలా ప్రణాళికలు రచిస్తోంది.టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్, డసాల్ట్ ఏవియేషన్స్ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. రెండు కంపెనీలు నాలుగు ప్రొడక్షన్ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్లపై సంతకాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ రాఫెల్ యుద్ధ విమానాల బాడీని ఇండియాలో తయారు చేయనుంది. ఫ్రాన్స్‌లో కాకుండా బయటి దేశంలో రాఫెల్ విమానాల బాడీని తయారు చేయటం ఇదే మొదటి సారి. ఇక, ఈ ఒప్పందాల నేపథ్యంలో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో రాఫెల్ యుద్ధ విమానాల విడి భాగాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.హైదరాబాద్‌లోని తయారీ కేంద్రం నుంచి రాఫెల్ యుద్ధ విమానానికి




సంబంధించిన కీలక విడిభాగాలను తయారు చేయనుంది. 2028 నాటికి రాఫెల్ విడిభాగాలు తయారయ్యేలా ప్రణాళికలు రచిస్తోంది. టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్‌తో చేసుకున్న ఒప్పందాలపై డసాల్ట్ ఏవియేషన్స్ చైర్మన్, సీఈఓ ఎరిక్ ట్రాపియర్ మాట్లాడుతూ.. 'ఇండియాలో సప్లై చెయిన్‌ను బలపర్చడానికి తీసుకున్న కీలక నిర్ణయం ఇది. టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్‌కు ధన్యవాదాలు. మా మద్దతుతో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ ఇండియాలో రాఫెల్ విమానాల తయారీని పెంచుతుంది' అని అన్నారు.

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు..
## ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే

బుధవారం లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు గురువారం కూడా అదే ధోరణిలో కదలాడుతున్నాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాల నేపథ్యంలో గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు, హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్ల కారణంగా లాభాల్లోకి వచ్చాయి.బుధవారం లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు గురువారం కూడా అదే ధోరణిలో కదలాడుతున్నాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాల నేపథ్యంలో గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు, హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్ల కారణంగా లాభాల్లోకి వచ్చాయి. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడం కూడా కలిసి వచ్చింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో పయనిస్తున్నాయి.బుధవారం ముగింపు (80, 998)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 190




పాయింట్లతో మొదలైన సెన్సెక్స్ కాసేపు లాభనష్టాలతో దోబూచులాడింది. ఆ తర్వాత లాభాల్లోకి ప్రవేశించింది. ఒక దశలో 460 పాయింట్లకు పైగా లాభపడింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో 316 పాయింట్ల లాభంతో 81, 315 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 97 పాయింట్ల లాభంతో 24, 718 వద్ద కదలాడుతోంది. అమెరికా మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఆసియా మార్కెట్లు ప్రస్తుతం మిశ్రమంగా కదలాడుతున్నాయి.

# రోజులో అరటి పండును ఏ సమయంలో తింటే మంచిది..?



అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. ఇతర పండ్లతో పోలిస్తే చాలా తక్కువ ధరను కలిగి ఉంటాయి. కనుకనే చాలా మంది అరటి పండ్లను తింటుంటారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ పండ్లు అందుబాటులో ఉంటాయి. అయితే అరటి పండ్లను తినే విషయానికి వస్తే రోజులో ఏ సమయంలో వీటిని తినాలని చాలా మంది సందేహిస్తుంటారు. ఏ సమయంలో ఈ పండ్లను తింటే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి, ఏ సమయంలో ఈ పండ్లను తినకూడదు.. వంటి సందేహాలు వస్తుంటాయి. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

వ్యాయామం చేయడానికి ముందు..

అరటి పండ్లను ఉదయం లేదా సాయంత్ర వ్యాయామం చేయడానికి 30 నిమిషాల ముందు తీసుకుంటే మంచిది. అదే శారీరక శ్రమ చేసే వారు అయితే పని చేయడానికి 30 నిమిషాల ముందు తీసుకోవాలి. పని మధ్యలో విశ్రాంతి లభిస్తే మళ్లీ పండ్లను తినవచ్చు. కానీ 30 నిమిషాలు ఆగిన తరువాతే పని మొదలు పెట్టాలి. అరటి పండ్లలో తేలిగ్గా జీర్ణం అయ్యే పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన చక్కెరల జాబితాకు చెందుతాయి. ముఖ్యంగా గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ ఉంటాయి. ఇవి చాలా సులభంగా జీర్ణం అవడమే కాకుండా మన శరీరానికి తక్షణమే శక్తిని అందిస్తాయి. దీంతో వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసేవారికి కావల్సినంత శక్తి లభిస్తుంది. నీరసం రాకుండా ఉత్సాహంగా వ్యాయామం చేయవచ్చు లేదా పనిచేయవచ్చు. ఉదయం వ్యాయామం చేసే ముందు అరటి పండ్లను తిని చేస్తే ఎంతో మేలు జరుగుతుంది.

బ్రేక్ ఫాస్ట్ సమయంలో..

అరటి పండ్లను ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత కూడా తినవచ్చు. కానీ కనీసం 40 నిమిషాలు ఆగాల్సి ఉంటుంది. దీంతో మనం తిన్న బ్రేక్ ఫాస్ట్‌లో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఆ తరువాత అరటి పండ్లను తింటే మేలు జరుగుతుంది. ఈ సమయంలో ఎక్కువగా బాగా పండిన అరటి పండ్లను తింటే మంచిది. వీటిల్లో పెక్టిన్ ఉంటుంది. ఇది ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చూస్తుంది. కాస్త పచ్చిగా ఉండే అరటి పండ్లను కూడా ఈ సమయంలో తినవచ్చు. కానీ బరువు తగ్గాలనుకునే వారు మాత్రమే ఈ పండ్లను తినాలి. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది.

# సాయంత్రం సమయంలో చిరుతిండికి బదులుగా వీటిని తినండి..

## ఎన్నో లాభాలు కలుగుతాయి..!

సాయంత్రం అయిందంటే చాలు.. చాలా మంది ఏం చిరు తిండి తిందామా అని ఆలోచిస్తుంటారు. ప్రస్తుతం చాలా మంది అనారోగ్యకరమైన ఆహారాలనే స్నాక్స్ రూపంలో తింటున్నారు. దీంతో వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు. అయితే సాయంత్రం సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాలను తింటే దాంతో పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలగడమే కాదు, పోషకాలు కూడా లభిస్తాయి. అలాగే వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి స్నాక్స్‌లో అంజీర్ ఒకటి అని చెప్పవచ్చు. ఇవి పండ్లుగా, డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ మనకు అందుబాటులో ఉన్నాయి. అయితే పండ్లు లభించాలంటే కేవలం సీజన్‌లోనే వస్తాయి. కానీ అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను మనం ఎప్పుడైనా కొనవచ్చు. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను 3 లేదా 4 తీసుకుని ఉదయం నీటిలో నానబెట్టాలి. సాయంత్రం సమయంలో వీటిని స్నాక్స్‌లా తినాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.



**బరువు తగ్గేందుకు..**

అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ అనే వ్యాధితో బాధ పడేవారికి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా రాత్రి పూట ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**300కు పైగా జీవక్రియలకు..**

అంజీర్ పండ్లలో మన శరీరానికి ఉపయోగపడే అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. కండరాలను పటిష్టం చేస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను తింటుంటే పొటాషియం కూడా అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చేస్తుంది. డ్రై అంజీర్ పండ్లను తింటే మెగ్నిషియం కూడా అధికంగానే పొందవచ్చు. ఇది మన శరీరంలో 300కు పైగా జీవ రసాయనిక చర్యలను ప్రేరేపిస్తుంది. దీంతో కండరాలు, నాడులు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బీపీ అదుపులో ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

అంజీర్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. శరీరంలోని కణాలకు ఆక్సిజన్ ఎక్కువగా అందేలా చూస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. అంజీర్ పండ్లలో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు శరీరానికి శక్తి అందేలా చేస్తుంది. కణాలకు మరమ్మత్తులు చేస్తుంది. ఈ పండ్లలో ఉండే మాంగనీస్ ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తుంది. మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచి క్రిములను అడ్డుకుంటుంది. దీంతో వ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. అంజీర్ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మిల్కీ బ్యూటీ తమన్నా దూకుడు మామూలుగా లేదే!

మిల్కీ బ్యూటీ తమన్నా దూకుడు మామూలుగా లేదే! నిన్నటి వరకు తెలుగు సినిమాలతోనే నిరంతరం బిజీగా ఉంటూ సౌత్‌లో అగ్ర కథానాయికగా అలరించిన మిల్కీ బ్యూటీ తమన్నా ఒక్కసారిగా బాలీవుడ్‌లో ఊహించని రీతిలో వేగం పెంచింది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలు గడుస్తున్నా? గ్లామర్‌తో పాటు నటనలోనూ చెక్కుచెదరని ప్రజాదరణతో సరికొత్త ఊపును ప్రదర్శిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో ముద్దుగుమ్మ దూకుడు చూసి ట్రేడ్ వర్గాలు సైతం ఆశ్చర్యపోతున్నాయి. వరుస అవకాశాలతో ఉత్తరాదిలో పట్టును మరింత బలోపేతం చేస్తోంది. అక్కడ కూడా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలుస్తోంది.టాలీవుడ్ లో ఐడెంటిటీ పోరాటాలు! ప్రస్తుతం తమన్నా ఖాతాలో ఏకంగా నాలుగు హిందీ సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. విభిన్నమైన కథాంశాలు, వైవిధ్యభరితమైన పాత్రలతో రూపొందుతున్న చిత్రాల్లో అమ్మడు కీలక పాత్రలు పోషిస్తోంది. కామెడీ, డ్రామా, యాక్షన్ నుంచి సస్పెన్స్ థ్రిల్లర్స్ వరకు ప్రతి సినిమాలోనూ తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే వీటిలో కొన్ని సినిమాల షూటింగ్‌లు ముగింపు దశకు చేరుకోగా, మరికొన్ని శరవేగంగా చిత్రీకరణ జరుపుకుం టున్నాయి.

# నార్త్ అమెరికాలో ‘ ది ప్యారడైజ్’ ర్యాంపేజ్..




నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన భారీ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామా ‘ది ప్యారడైజ్’పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ‘దసరా’ సినిమాతో తనదైన మాస్ మేకింగ్‌తో ఆకట్టుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని తెరకెక్కించడంతో సినిమాపై భారీ ఆసక్తి నెలకొంది. ఈసారి నాని మరింత భిన్నమైన పాత్రలో కనిపించనుండటంతో అభిమానులు సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం విడుదలకు మరికొద్ది గంటలే సమయం ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి.

ఇదిలా ఉంటే.. విడుదలకు ముందే ‘ది ప్యారడైజ్’ ఓవర్సీస్ మార్కెట్‌లో సత్తా చాటుతోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ఈ సినిమాకు వస్తున్న స్పందన ఇప్పుడు చిత్రబృందంలో ఉత్సాహాన్ని పెంచుతోంది.

# కర్ణుడిగా మాస్ హీరో కొత్త అవతారం

టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, కొరియోగ్రాఫర్‌గా కూడా తన ప్రతిభను చాటుకున్న లారెన్స్.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇప్పటికే పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులను ప్రకటించిన ఆయన ఇప్పుడు ఊహించని విధంగా మరో భారీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.రాఘవ లారెన్స్ హీరోగా తెరకెక్కనున్న ఈ కొత్త చిత్రానికి ‘మహావీర్ కర్ణ’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. భారతీయ ఇతిహాసాల్లో అత్యంత శక్తివంతమైన, విషాదభరితమైన పాత్రల్లో ఒకటిగా గుర్తింపు పొందిన కర్ణుడి జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు తొలిసారి రాఘవ లారెన్స్ ఇలాంటి భారీ చారిత్రక నేపథ్యంతో కూడిన పాత్రలో కనిపించనుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు రమేష్ వర్మ దర్శకత్వం వహించనున్నారు. ‘ఖిలాడి’, ‘రాక్షసుడు’ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రమేష్ వర్మ.. ఈసారి పూర్తిగా భిన్నమైన కథా ప్రపంచాన్ని ఎంచుకున్నారు. ఇప్పటివరకు యాక్షన్, క్రైమ్, థ్రిల్లర్ తరహా కథలను తెరకెక్కించిన ఆయన.. తొలిసారి పురాణ, ఇతిహాస నేపథ్యంతో కూడిన భారీ చిత్రాన్ని ఎలా ఆవిష్కరిస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది. ‘మహావీర్ కర్ణ’ ఫస్ట్




లుక్‌ను కూడా మేకర్స్ విడుదల చేశారు. ఇందులో రాఘవ లారెన్స్ కర్ణుడి పాత్రలో కనిపిస్తున్న తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యోధుడి వేషధారణ, గంభీరమైన రూపంతో లారెన్స్‌ను చూపించిన విధానం సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముఖ్యంగా కర్ణుడి పాత్రలో ఆయన కనిపించనున్న తీరు అభిమాను లకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది. మహాభారతంలో కర్ణుడి పాత్రకు ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉంది. దానధర్మాలకు ప్రతీకగా, గొప్ప యోధుడిగా, స్నేహానికి కట్టుబడి నిలిచిన వ్యక్తిగా కర్ణుడిని చూపిస్తారు. అదే సమయంలో అతడి జీవితంలో ఎదురైన అవమానాలు, కుటుంబ రహస్యాలు, విధి తీసుకొచ్చిన మలుపులు, యుద్ధంలో అతడి పోరాటం వంటి అంశాలు కూడా ఎంతో నాటకీయతను కలిగి ఉంటాయి. ఇలాంటి బలమైన పాత్రను తెరపై ఆవిష్కరించేందుకు భారీ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం, విజువల్ ఎఫెక్ట్స్ అవసరం అవుతాయి. ఈ చిత్రాన్ని బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీతో పాటు ఇతర భాషల్లోనూ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం యుద్ధ సన్నివేశాలు, భారీ సెట్లు, అప్పటి కాలానికి తగ్గ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా సన్నాహాలు చేయనున్నట్లు తెలుస్తోంది

# బాలకృష్ణ వాయిస్‌తో ఫహద్ ఫాసిల్ ‘డోన్ట్ ట్రబుల్ ది ట్రబుల్’ ట్రైలర్

మాలీవుడ్ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాసిల్ హీరోగా నటిస్తున్న తెలుగు డెబ్యూ ఫిల్మ్ ఊశీఙ’ ్ీశీబఎ్రీవ ్టవ ్ీశీబఎ్రీవ. ఫాంటసీ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రాన్నిబాహుబలి ఫేం ఆర్కా మీడియా వర్క్స్ తెరకెక్కిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. శశాంక్ యేలేటి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.

ఊరిలో ఒక నక్క ఉండేది.. దానికి రెండు విషయాలు చాలా బాగా తెలుసు.. ఒకటి డబ్బులు.. రెండోది ట్రబుల్ అంటూ బాలకృష్ణ వాయిస్ ఓవర్‌తో షురూ అయింది ట్రైలర్. ఎక్కడ డబ్బులున్నా అది వాసనతో పసిగట్టేసేది.. ఎక్కడ ట్రబుల్ ఉన్నా అది తప్పించుకుని పారిపోయేది.. ఒక రోజు డబ్బులు, ట్రబుల్ ఒకేసారి ఎదురయ్యాయి. నక్కకు డబ్బులు మాత్రమే కనిపించాయి.. కానీ దాని పక్కనే ట్రబుల్ కనిపించలేదు.. అంటూ సాగుతున్న ట్రైలర్ ఫహద్ ఫాసిల్‌తోపాటు సారా పాలేకర్ మధ్య సన్నివేశాలతో కొంచెం ఫన్, కొంచెం సీరియస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఆర్కా మీడియా వర్క్స్, ఎస్ ఎస్ రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ వాష్ట్రశీఖఅస్త్ర దీబంఱఅవం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఎస్ఎస్ రాజమౌళి సమర్పిస్తున్న ఈ



మూవీకి కాలభైరవ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 2న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా ఈ మూవీని విడుదల చేస్తున్నారు.

# మరోసారి విజయ్ దేవరకొండ--రష్మిక జోడీ మ్యాజిక్..




టాలీవుడ్‌లో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన జోడీల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. ‘గీత గోవిందం’, ‘డియర్ కామ్రేడ్’ చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట మరోసారి ‘రణబాలి’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ‘ఏందయ్యా స్వామి’ అనే పూర్తి పాటను చిత్రబృందం విడుదల చేసింది. ‘ఏందయ్యా స్వామి’ పాటకు అజయ్--అతుల్ సంగీతం అందించారు. పల్లెటూరి జానపద శైలికి ఆధునిక మెలోడీ స్వరాలను జోడిస్తూ పాటను ప్రత్యేకంగా రూపొందించారు. మొదటిసారి వినగానే శ్రోతలను ఆకట్టుకునేలా సంగీతాన్ని తీర్చిదిద్దారు. పాటలోని సాహిత్యం కూడా గ్రామీణ ప్రేమ, భావోద్వేగాలను ప్రతిబింబించేలా సాగుతుంది.కొత్త సినిమాలు చూడండి“ఏందయ్యా స్వామి.. ఇంతగా గాస్తాంది.. ఎన్నెలా ఊపేస్తా ఉంది” అంటూ సాగే పదాలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే పదజాలం, జానపద బాణీ, మెలోడీ కలయిక పాటకు ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నాయి. ఈ పాటలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో ‘గీత గోవిందం’, ‘డియర్ కామ్రేడ్’ సినిమాల్లో ఈ జోడీకి వచ్చిన ఆదరణ నేపథ్యంలో.. ‘రణబాలి’లో వీరిద్దరినీ కలిసి చూడటంపై అభిమానుల్లో మొదటి నుంచే ఆసక్తి ఉంది.

భావోద్వేగాలు, సహజమైన హావభావాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పాత్రలకు తగ్గట్టుగా విజయ్, రష్మిక కనిపిస్తున్న తీరు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పాటలోని దృశ్యాల్లో పల్లెటూరి వాతావరణాన్ని సహజంగా చూపించే ప్రయత్నం కనిపిస్తోంది. పాత్రల దుస్తులు, పరిసరాలు, విజువల్స్ అన్నీ కథ జరిగే ప్రాంతానికి తగ్గట్టుగా ఉండటంతో పాటకు మరింత సహజత్వం వచ్చింది.



# ఏడాదిగా సోషల్ మీడియాకు దూరంగా ఐశ్వర్య లక్ష్మి..

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య లక్ష్మి గత ఏడాది కాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నారు. సాధారణంగా సినీ తారలు తమ సినిమాల ప్రచారం, వ్యక్తిగత విషయాలు, అభిమానులతో అనుసంధానం కోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగిస్తుంటారు. తాజాగా తన నిర్ణయం వెనుక ఉన్న కారణాలను ఆమె వెల్లడించారు.సోషల్ మీడియాను పూర్తిగా వదిలేస్తానని తాను ఎప్పుడూ ఊహించలేదని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. మొదట కొంతకాలం మాత్రమే సామాజిక మాధ్య మాలకు విరామం తీసుకుని, ఆ తర్వాత మళ్లీ తిరిగి రావాలని భావించానని చెప్పారు.